తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

శుక్రవారం 04 జూలై 2025 | పేజీలు : 8

Follow :

## హుజూర్ నగర్ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా

# వందరోజుల ప్రణాళిక

### పట్టణంలో అవగాహన ర్యాలీ



**హుజూర్ నగర్, జులై 3 (జనం సాక్షి):** సుస్థిర పట్టణాభివృద్ధి సాధనే లక్ష్యంగా అన్ని మునిసిపాలిటీల్లో వంద రోజుల ప్రణాళిక అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ నిర్ణయం మేరకు 'ఒక చర్య- ఒక మార్పు' అనే నినాదంతో 'ప్రజలే ముందు' అన్న విధానంలో భాగంగా పట్టణాల అభివృద్ధికి బాటలు వేయనున్న ఈ ప్రణాళికను గత జూన్ నెల రెండో తేదీ నుంచి సెప్టెంబరు పదో తేదీ వరకూ అమలులో భాగంగా గురువారం హుజుర్ నగర్ మున్సిపాలిటీలో 25వ వార్డులో శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సులువ చంద్రశేఖర్ లు ప్రారంభించారు. రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీల్లో అవగాహనా ర్యాలీలు నిర్వహించుచున్న క్రమంలో హుజూర్ నగర్ పట్టణంలో సీతారాం నగర్ 25వ వార్డులో ప్రజల్లో అవగాహన నిమిత్తం ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనే సామర్థ్యం గల పట్టణముగా హుజూర్నగర్ ను రూపొందించడమే ఈ ప్రణాళిక లక్ష్యమని హుజూర్ నగర్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్ తెలిపారు. ఈ ప్రణాళిక అమలులో భాగంగా మునిసిపల్ రికార్డుల్లో ఉన్న తాగునీటి కనెక్షన్లతో పాటు కొత్త కనెక్షన్లను ఆన్లైన్లో నమోదు చేస్తామని, ఇంటి పన్ను తక్కువ మదింపు చేసిన ఆస్తులను, అసలు పన్ను వేయని ఆస్తులను భువన్ సర్వే ద్వారా గుర్తించి వాటిపై సరైన ఆస్తి పన్ను వసూలు చేస్తామని, ప్రజల్లో తడి చెత్త, పొడి చెత్త గురించి అవగాహన కార్యక్రమం చెత్తబుట్టలతో ప్రదర్శన ద్వారా వార్డ్ ప్రజలకు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, 25 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సులువ చంద్రశేఖర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మిగతా 7లో



## ప్రమాదకర రోడ్డు..

## పక్కన ప్రహరీ లేని బావి

**భూదాన్ పోచంపల్లి, జూలై 3(జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని నారాయణగిరి నుండి జగత్ పల్లి గ్రామనికి, పోచంపల్లి కి వెళ్లే రోడ్డు పక్కన ఎటువంటి ప్రహరీ లేకుండా ప్రమాదకరంగా వ్యవసాయ బావి ఉంది. రోడ్డు పూర్తిగా గుంతలు గుంతలు ఉండటంతో అటుగా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఆ బావి మొత్తం గుర్రపు డెక్కతో నిండి ఉండడం వల్ల, బావి ఉన్నట్లు ఏర్పడడం లేదు. సైడ్ వాల్స్ లేకపోవడంతో రాత్రి సమయంలో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని, వర్షాల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేసి, బావి పక్కన సైడ్ వాల్స్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## నేడు హైదరాబాదులో ముఖ్య కాంగ్రెస్ నాయకుల సమావేశం



**హుజూర్ నగర్, జూలై 3 (జనంసాక్షి):** ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే అధ్యక్షతన హైదరాబాదులో ముఖ్య కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ముఖ్య కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి శుక్రవారం 4వ తారీఖున సాయంత్రం 3గంటలకు హైద్రాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సభకు ముఖ్య కార్యకర్తలందరూ తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## అక్రమ కేసులకు భయపడం

- కేసులు, జైళ్ళు మాకేం కొత్త కాదు
- కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అక్రమ కేసులు పెడుతుంది
- ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తుంది
- నీళ్ళ శాఖ మంత్రికి నీటిపారుదల శాఖపై అవగాహనే లేదు
- రోడ్ల శాఖ మంత్రి కొత్తగా వేసిన రోడ్లు ఏమీ లేవు
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

7లో





# వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** గురువారం కలెక్టరేట్ లో వనమహోత్సవం, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, రీఛార్జ్ స్ట్రక్చర్స్ , స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్, శానిటేషన్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. వనమహోత్సవంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన 59884 లక్ష్యాలను 18 శాఖలు సమన్వయంతో పనిచేసి ఇచ్చిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి కల్లా పూర్తి చేయాలని అన్నారు.ముఖ్యంగా డిఆర్డిఓకు 28870 , మున్సిపల్ శాఖకు15532, అటవీ శాఖకు 4320, వ్యవసాయ శాఖకు 3831, ఇరిగేషన్, సిఎడి శాఖలకు 2578 కేటాయించడం జరిగిందన్నారు.వీటికి స్థలాల ఎంపిక చేయాలని తెలిపారు ఉపాధి హామీ పథకం కింద ఎస్టిమేట్ జనరేట్ చేసి డిఆర్డిఓ మొక్కలను పంపిణీ చేయాలని తెలిపారు.ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గుర్తించిన ప్రాంతాలలో ఫిట్టింగ్ ప్లాంటేషన్ చేసి టీజీఎఫ్ ఎంఎస్ సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. ఎంపీడీవోలు హరితవనాలు అటవీ ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలాలలో మూడు విఐపి స్థలాలను సిద్ధం చేసుకుని ఉండాలని తెలిపారు.అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో స్థలాలు ఎంపిక చేయాలన్నారు. నర్సరీల నుండి మొక్కలను గుర్తించిన ప్రాంతాలలో ఏ ప్రాంతానికి కేటాయించబడినవో తెలుపాలన్నారు. రెవెన్యూ ప్లాంటేషన్లు మూడు అడుగుల పైన మొక్కలు నాటాలన్నారు. పాఠశాలలు, వెల్ఫేర్ హాస్టల్లో మునగ,కరివేపాకు,ఉసిరి, మారేడు, వెలగ మొక్కలు నాటాలని పేర్కొన్నారు ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పల్లె ప్రకృతి వనాలలో ఉన్న గ్యాప్ లలో మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్సైజ్ శాఖ వారు 94 వేల మొక్కలు లక్ష్యం కాగా వీటి కొరకు 88 ఎకరాల సొసైటీ భూములను గుర్తించడం జరిగిందని, వీటిలో ఈత తాటి మొక్కలు నాటాలని, అన్ని శాఖల అధికారులు తమకు ఇచ్చిన లక్ష్యాలను సెప్టెంబర్ కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు.ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమం వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ స్వచ్ఛభారత్ గ్రామీణ కార్యక్రమ ప్రగతిపై మండలాల వారిగా సమీక్షించారు.స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమంలో సంబంధించి ఆదేశాలు జారీ చేశారు. గ్రామలలో రహదారులు పరిశుభ్రంగా ఉంచాలని, సీజనల్ వ్యాధుల పట్ల చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ పంచాయతీ అవార్డులకు సంబంధించి తొమ్మిది థీమ్స్ గురించి వివరించడం జరిగింది, పంచాయతీ ఇండెక్స్ డిఎల్పిఓ నారాయణరెడ్డి పిపిటి ద్వారా వివరించారు.ఈ కార్యక్రమం అనంతరం జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్ తెలంగాణ డిఈఈటీ ప్లాట్ ఫారం పరిశ్రమ సహకారం ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగ ఆఫర్లను పొందటంలో సహాయపడుతుంది.డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ద్వారా అభ్యర్థులకు ఉద్యోగాలను సులభతరం చేసిందన్నారు. యువత ఉపాధి అవకాశాలు పొందటంలో సహాయపడుతుందని, మండల అధికారులు మండల సమావేశాలలో దీని గురించి తెలుపాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వీవి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిప్యూటీ సీఈఓ శిరీష, డిపిఓ యాదయ్య ,డిఎల్పిఓ నారాయణరెడ్డి, సంబంధిత శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, సిబ్బంది పాల్గొన్నారు



జనంసాక్షి



## దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**

**హుజూర్ నగర్, జులై 3 (జనంసాక్షి):**
ఈ నెల 9న దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం కార్మిక సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యులు కట్టే పన్నులతో నడిచే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు సంపద దోచిపెట్టడం ఎంతవరకు న్యాయం, సబబు అని ప్రభుత్వాలను ప్రశ్నించారు. ప్రభుత్వానికి అధిక పనులు చెల్లించే 72% సామాన్యులలో కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. అటువంటి కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కార్మికులందరూ పోరాటాలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమీకరణ, ఉద్యమాల ద్వారానే హక్కులు సాధించబడతాయని, సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్మికులకు ఏమి కావాలో కార్మిక వర్గాలకే తెలుస్తుందని, కార్పొరేట్ సంస్థలకు వాళ్లకు మద్దతిచ్చే ప్రభుత్వ అధినేతలకు తెలియదని ఎద్దేవా చేశారు. కుల, మత అబద్ధాలతో పాలకులు ఎక్కువ కాలం అధికారంలో ఉండలేరన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, జెట్టి ప్రసాద్, మారుడి శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి, ఎస్.కె హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వాలి..
# విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలి

❑ డొనేషన్లు తీసుకుంటున్న ఇంజనీరింగ్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

❑ ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ




**భూదాన్ పోచంపల్లి, జులై 3 (జనంసాక్షి):**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం భూదాన్ పోచంపల్లి మండలం దేశముఖి గ్రామంలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం భూదాన్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ.. ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. నేడు అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి అవుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. 7200 కోట్ల రూపాయలను పెండింగ్ లో ఉంచి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేయనుందని ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను కోసిన రూపాయి లేదంటూనే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలకు నిధులు చెల్లిస్తున్న విద్యార్థులకు మాత్రం స్కాలర్షిప్ లకు , ఫీజు రియంబర్స్మెంట్లకు ఎందుకు బడ్జెట్ లేదని ప్రశ్నించారు. మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ప్రజాప్రతినిధులకు ప్రతినెల లక్షల్లో జీతాలు ఇస్తుండ్రు, ప్రపంచ అందాల పోటీలు నిర్వహించి 200 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల బిల్లు చెల్లిస్తున్నారు. కానీ ఈ పథకం ద్వారా చదువుకునే పేద విద్యార్థులకు ఎందుకు సహాయంగా తోడ్పడడం లేదని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని, విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, డొనేషన్లు తీసుకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలల పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు గోరుగంటి ముత్యాలు, లావణ్య ,దీప్తి, లక్ష్మీనారాయణ ,మహేందర్ రెడ్డి ,సాయి గణేష్ ,లోకేష్, శేఖర్ రెడ్డి ,గణేష్ ,మౌనిక, ఇందు, చంద్రయ్య సంధ్య, మానస, లావణ్య, నందిని, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా పీర్ల ఊరేగింపు

**హుజూర్ నగర్, జులై 3 (జనంసాక్షి):**
పట్టణంలోని ముజావారు షేక్ సైదా ఆధ్వర్యంలో పీర్ల ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ పాల్గొన్నారు. గురువారం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ అనాదికాలంగా హిందూ ముస్లిం ఐక్యతగా జరుపుకునే పీర్ల పండుగను హుజూర్ నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం ఇంత ఘనంగా నిర్వహిస్తున్నటువంటి ముజావారిలని అభినందిస్తూ, ఆరో తారీకు జరగబోయే మొహరం పండుగను ప్రజలందరూ పాల్గొనాలని, పండుగ సందర్భంగా పాడిపంటలు మంచిగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అనాదికాలంగా వస్తున్న ఇటువంటి పండుగలను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ వైస్ ప్రెసిడెంట్ కోలపూడి యోహాన్, పట్టణ కార్యదర్శి



ఎడవెల్లి వీరబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్లండ వీరారెడ్డి, సోషల్ మీడియా అనీఫ్, యువ నాయకులు చలిగంటి గణేష్, ముజావర్లు మోహిన్, నాగుల్ మీరా, మేరా భాష, చాంద్ పాషా పాల్గొన్నారు.



## 700సర్వే నెంబర్ లో పట్టాలిచ్చిన వారికి ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు నిర్మించాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**

**భువనగిరి టౌన్, జులై 3 (జనం సాక్షి)**
ప్రభుత్వం ప్రజా పాలనలో ఎంతోమంది ఇంటి స్థలాలు ఇవ్వాలని ఇల్లు నిర్మించాలని దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది ప్రభుత్వం మారి 20 నెలలు అవుతున్న ఇంతవరకు పేదల ఇండ్లు నిర్మించకపోవడం దురదృష్టకరం 700 సర్వే నెంబర్లు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన వారికి భూమిని చదును చేసి వారికి ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడం 2005లో పట్టాక్ సర్టిఫికెట్లు ఇచ్చిన వారికి లేఅవుట్ చేసి భూమిని ఇంటి స్థలాన్ని ఇంతవరకు ఇవ్వలేదు సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నా పాలకులు మారినా ప్రభుత్వాలు మారినా నేటికీ వారికి స్థలాన్ని చూయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు కావున వెంటనే వారికి ఇంటి స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంతవరకుఇందిరమ్మ ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్న వారికి ఇండ్లు. నిర్మించాలని సిపిఎం పార్టీ కోరుతున్నది భువనగిరి పట్టణంలో కిరాయి ఇండ్లలో ఉండి అధిక భారం అవుతున్నది ఒకవేళ కుటుంబంలో సభ్యుడు మరణిస్తే ఇంట్లోకి వేయకుండా చెట్ల కింద వేసి లేదా హాస్పటల్ నుంచి స్మశాన వాటికకు తీసుకు వెళ్లే దహనం చేసే పరిస్థితి ఉన్నది అందుకే నిరుపేదలకు ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారంగా ఇల్లు లేని వారికి స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తానని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పట్టణ కార్యదర్శివర్గ సభ్యురాలు కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, వల్లాస్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలి

❍కొంతమంది వ్యక్తులు చేసే తప్పుడు విమర్శలను ప్రజలెవరూ నమ్మరు

❍సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గుత్తి బాలశంకర్



**భూదాన్ పోచంపల్లి, జులై 3(జనం సాక్షి):**
భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కొన్ని మీడియా చానెల్స్, కొంతమంది వ్యక్తులు కావాలని, అసత్య ప్రచారాలు చేయడం అసత్య వార్తలు రాయడం హేయమైన చర్య అని సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గుత్తి బాలశంకర్ అన్నారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ.. ప్రజాసేవే ధ్యేయంగా, పార్లమెంట్ వేదికగా, ప్రజా క్షేత్రంలో రాష్ట్ర అభివృద్ధి, భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న యువ ప్రజానాయకుడు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అని అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి కోసం నిత్యం ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని అన్నారు. విద్య, ఆరోగ్య, రహదారి మౌలిక సదుపాయాలు, మూసి పునర్జీవన కోసం పాదయాత్రలు చేయడం, రైతుల కోసం ప్రత్యేకంగా తీసుకున్న చొరవలు, పెండింగ్ రైల్వే పనులు పూర్తి చేయడం కోసం కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేయడం, బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధికి చొరవ తీసుకోవడం, రైల్వే అండర్ పాస్ ఓవర్ బ్రిడ్జిల సమస్యలపై కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లడం పరిష్కారానికి చొరవ చూపడం, యువతకి ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో ఆయన పోషిస్తున్న పాత్ర ప్రజలకు అందరికీ తెలిసిందేనని, పార్లమెంట్ కి 100 శాతం హాజరై నెంబర్ వన్ హాజరు సాధించిన ఎంపీగా పేరు తెచ్చుకున్న గొప్ప నాయకుడు అని కొనియాడారు. ప్రజల ప్రేమ ఆదరణ ఎంపీ పై ఉన్నాయి. కాబట్టి కొన్ని మీడియా చానళ్లు, కొంతమంది వ్యక్తులు చేసే తప్పుడు విమర్శలను ప్రజలెవరూ నమ్మరు కాబట్టి వ్యక్తిగత, రాజకీయ అసూయలకు దూరంగా ఉండి, నిజాయితీగా పనిచేస్తున్న ఎంపీకి మద్దతుగా ఉండటం మన బాధ్యత అని అన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్



**కల్లూరు జూలై 03 (జనంసాక్షి)**
కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్వయంగా లబ్ధిదారులకు గృహాల కెళ్ళి గురువారం అందజేశారు. మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే మా అజెండా అంటు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందిన 23 మంది లబ్ధిదారులకు 5,73,500 లక్షలరూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యా యి. దీంతో మండల పరిధిలోని కొర్లగూడెం పేరువంచ, జిడిబి పల్లి , కల్లూరు లోని పలువురు లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ఇంటి తోబుట్టువుగా ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ చెక్కులను అందజేసి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు. నేరుగా ఇండ్లకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం పట్ల పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే డాక్టర్ రాగమయికి ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సంతాన వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ దారా రంగా ,కీసర మోహన్ రెడ్డి, బొల్లం రామారావు పరిమి భరత్ , జోన బోయిన గోపాలరావు,సంఘం రామకృష్ణ ,జీనుగు భాస్కరరావు, ఆళ్లకుంట నరసింహారావు, పోట్రు అర్జున్ రావు, నల్లగట్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూమి తగాదాలతో ఘర్షణ

### ఒకరికి తీవ్ర గాయాలు

### తీవ్రంగా గాయపడిన శానం భరత్



**పెన్ పహాడ్ జూలై 03 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని లింగాల రెవెన్యూ గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూమి గెట్టు తగాదాల్లో ఇరువురు కుటుంబ సభ్యులు ఘర్షణ పడి కొట్టు కోవడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి.
గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. నేరేడుచర్ల మండలం బక్కయ్య గూడెం గ్రామానికి చెందిన రైతులు శానం రామలింగయ్య. శానం వెంకటేశ్వర్లు. కుటుంబ సభ్యుల వ్యవసాయ భూములు పెన్ పహాడ్ మండలం లింగాల గ్రామ శివారులో ఉన్నాయి. గురువారం శానం రామలింగయ్య. ఆయన కుమారుడు భరత్. భార్య కలమ్మలు. శానం వెంకటేశ్వర్లు . ఆయన కుమారులు నాగేంద్రబాబు. లక్ష్మణ రావు లు ఇరువురు కుటుంబ సభ్యులు భూముల గెట్టు వద్ద ఘర్షణ పడ్డారు. ఇరువురు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో భరత్ కు తీవ్ర గాయాలయ్యాయి.తల్లి కలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై కష్టల గోపికృష్ణ తెలిపారు.

# యువ రైతుకు పాముకాటు

### భువనగిరి ఆసుపత్రికి తరలింపు

### పాముకాటు చికిత్సకు అవసరమైన అన్ని మందులు మోత్కూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయి. డాక్టర్ హేమంత్ కుమార్



**మోత్కూరు, జూలై 4/2025( జనంసాక్షి ):**
దాచారం గ్రామానికి చెందిన చిల్లర ప్రశాంత్ (తండ్రి వీరయ్య)అనే యువ రైతు తన పొలంలో వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న సమయంలో ఆకస్మాత్తుగా నీటిలో పాము అతన్ని కాటేసింది. ఈ ఘటన అనంతరం వెంటనే స్పందించిన స్థానికులు ఆయనను మోత్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన వైద్యులు, పాము కాటుకు సంబంధిత మందులు ఇచ్చి మరింత మెరుగైన చికిత్స కోసం భువనగిరి ఆసుపత్రికి రిఫర్ చేశారు. 108 అంబులెన్స్ సిబ్బంది ఆయనను భువనగిరికి తరలించారు. ఈ నేపథ్యంలో మోత్కూరు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ, ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందన్నారు. పాము కాటు సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తక్షణమే ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. పాముకాటు చికిత్సకు అవసరమైన అన్ని మందులు మోత్కూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాటు మందులు, ఆకుపసరుల వంటి వాడకూడదని హెచ్చరించారు.



# ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలను పెంచాలి

## డిఐఈఓ భాను నాయక్

**ఆత్మకూర్ ఎస్, (జనంసాక్షి):**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లను పెంచి వాటిని బతికించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి భాను నాయక్ అన్నారు. గురువారం నెమ్మికల్ ప్రభుత్వ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత ఏడాది కన్నా ఈ ఏడాది 30% అడ్మిషన్లను పెంచే బాధ్యత అధ్యాపకులు తీసుకోవాలని సూచించారు. కళాశాల పరిసర ప్రాంతాల్లోని పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను జూనియర్ కళాశాలలో చేర్పించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన టాయిలెట్స్, లైబ్రరీ, రీడింగ్ రూమ్స్, తరగతి గదులు, ఫర్నిచర్, ఉచిత పాఠ్యపుస్తకాలను అందిస్తున్నామన్నారు. సూర్యాపేట జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయని వాటిల్లో ప్రవేశాల శాతం పెంచేందుకే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.నెమ్మికల్ కళాశాలలో ఇప్పటివరకు 127 అడ్మిషన్లు జరిగాయని ఇంకా పెంచాల్సిన బాధ్యత అధ్యాపకులు తీసుకోవాలని కోరారు. ప్రతి తరగతిలో 40 మంది విద్యార్థులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు ప్రతి కళాశాలను ఒకసారి సందర్శించి అధ్యాపకులకు చూచనలు చేశానన్నారు. జిల్లాలో గతంలో 2200 అడ్మిషన్లు ఉన్నాయని ఈ ఏడాది 3500 కు పెంచే బాధ్యత తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ గుణగంటి వెంకటేశ్వర్లు అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు



# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులను వినియోగించాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంతరెడ్డి సూచించారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ 100 రోజుల కార్యచరణలో భాగంగా 29వ వార్డులో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్లాస్టిక్ భయంకరమైన వాతావరణ ముప్పుగా మారిందని, ప్లాస్టిక్ వినియోగంపై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలందరూ ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని కోరారు.అనంతరం స్థానికులకు క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న గ్రీన్ క్లబ్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ముప్పారపు నరేందర్, టెర్రస్ గార్డెన్ అసోసియేషన్ నిర్వాహకులు నల్లపాటి మమతా శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీఈ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, మాజీ కౌన్సిలర్ అనంతుల యాదగిరి, గ్రీన్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు మిరియాల వెంకటేశ్వర్లు, జవాన్ వేణు, ఆర్పీలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు

**ఆత్మకూరు (యస్), (జనంసాక్షి):**
మండల కేంద్రం లోని పూర్వ విద్యార్థుల భవనంలో పూర్వ విద్యార్థుల సౌజన్యంతో కంచి కామకోటి ట్రస్టు వారి శంకరా కంటి ఆసుపత్రి ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం గురువారం నిర్వహించారు. 100 మందికి కంటి పరీక్షలు చేయగా 50 మందికి శస్త్ర పరీక్షల అవసరాన్ని గుర్తించారు. వీరిని హైదరాబాదులో ఉన్న శంకర కంటి హాస్పిటల్ తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి అనంతరం ఇంటికి తీసుకొస్తారు. ఇంతటి కంటి సేవ చేసే శంకర్ కంటే హాస్పిటల్ యాజమాన్యానికి డాక్టర్స్ కు పూర్వ విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ కె సైదులు, వీరారెడ్డి, తంగేళ్ల పెద్ద వీరారెడ్డి, విసవరపు రాంరెడ్డి,జి గోపాల్ రెడ్డి, జె శ్రీనివాస్, ఎం కృష్ణమూర్తి, పి. మల్లయ్య, భత్తుల దామోదర్ రెడ్డి, పోరెల్ల సత్యం, ఎన్ పర్వతాలు, బి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ప్రియతమ నాయకులు,పేదల పెన్నిధి,పేదల కోసం నిరంతరం తపించే హృదయం కలిగిన నాయకుడు దేవరకొండ అభివృద్ధి ప్రదాత,దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏ.వి.రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి,శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

జనంసాక్షి @ పి.ఏ.పల్లి



## ఎమ్మెల్యే బాలు నాయక్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యంగా ఉండాలి

### కొండమల్లేపల్లి తహసిల్దార్ నరేందర్

**కొండమల్లేపల్లి, జులై 3 (జనంసాక్షి):**
దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని, శక్తివంతంగా పరిపాలిస్తూ ప్రజా నాయకుడిగా ఎదగాలని ప్రజలందరి ఆశీస్సులు ఆయనపై ఉండాలని తహసీల్దార్ నరేందర్ ఆకాంక్షించారు. ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో పేదలు, రైతుల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన జన్మదిన సందర్భంగా మొక్కను బహుకరించారు.



## ఆశా వర్కర్లను 3వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

**పెన్ పహాడ్, జులై 02 (జనంసాక్షి) :**
ఆశా వర్కర్లను 3వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. ఈనెల 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవీందర్, స్టాఫ్ నర్స్ సుజాత లకు సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రణపంగ కృష్ణ మాట్లాడుతూ ఎంతోకాలంగా చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నటువంటి ఆశ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని .వాటితో పాటు వారికి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ అందించాలని ఆయన అన్నారు. సీనియార్టీ ప్రకారం వారిని ఏఎన్ఎంలుగా ప్రమోట్ చేయాలని విధి నిర్వహణ కోసం వారికి స్కూటీలు ప్రభుత్వం ఇవ్వాలని. వేతనముతో కూడిన 20 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొని వారి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు కవిత, వెంకటరమణ, జి .కవిత, నీలా, రమణ, జ్యోతి , కనకమ్మ తదితరు పాల్గొన్నారు.

### ఈనెల 9న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను

## గ్రామీణ నిరసనలను జయప్రదం చేయండి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ

**భువనగిరి టౌన్, జులై 3( జనం సాక్షి )**
ఈనెల 9 దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవన్ భువనగిరిలో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మికుల, గ్రామీణ పేదల శ్రమను కార్పొరేట్ శక్తుల లాభాల కోసం పాలకులు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. 2014 నుండి అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం పరిశ్రమలతో పాటు, వ్యవసాయ రంగంలోను అనేక ప్రతికూలమైన విధానాలను అమలు చేస్తోందని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలు, కార్మిక కోడ్‌లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవని అన్నారు. చరిత్రాత్మక ఉద్యమంతో వాటిని మోదీ ప్రభుత్వం పక్కనపెట్టి దొడ్డిదారిన మరోరూపంలో అమలకు పూనుకుంటుందని విమర్శించారు. పని దినాలను 200కి పెంచాలన్న డిమాండ్‌ను పట్టించుకోవటం లేదని, రోజు కూలీ రూ.600 గా నిర్ణయించాలనె డిమాండ్ మోదీ ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు ఉందని అన్నారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీనే సంవత్సరానికి 150 రోజులు పని కల్పించాలని, వేతనం పెంచాలని, ఆధార్ అనుసంధానం తప్పనిసరి వద్దు అని చెప్పిన మోదీ సర్కార్ వీటిని పట్టించుకోవడంలేదని విమర్శించారు. గ్రామీణ ఉపాధి, ఆహార భద్రత, గృహ హక్కు, విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకత, దళిత, ఆదివాసీ, మహిళా హక్కులు, కౌలురైతులకు గుర్తింపు, మద్దతు ధరకై కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లతో నిర్వహిస్తున్న సమ్మెలో, గ్రామీణ నిరసన కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌలు, జిల్లా సహాయ కార్యదర్శులు సిరుపంగి స్వామి, గుంటోజి శ్రీనివాసాచారి, సల్లూరి కుమార్, కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మోత్కూర్ జులై 4/2025 (జనంసాక్షి)
దాచారం గ్రామానికి చెందిన రెడ్డిపల్లి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. స్నేహితుడి తండ్రి మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన 2007– 2008 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు గురువారం రోజున బాధిత కుటుంబానికి స్నేహితులు అందరూ కలిసి 21500 నగదును సత్తయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. రెడ్డిపల్లి పరశురాములుకు ధైర్యం చెబుతూ నీకు ఎప్పుడు తోడుగా ఉంటామని ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమం బాల్య స్నేహితులు వెంకన్న,నరేష్,బాలరాజు, నరేష్, మహేష్, పరుషరాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# జులై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**కోదాడ,( జనంసాక్షి):**
మోదీ ప్రభుత్వపు కార్మిక వ్యతిరేక విధానాలపై జులై 9న గుర్తింపు పొందిన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టి యు సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య తెలియ జేశారు. కోదాడ లాల్ బంగ్లా లో సార్వత్రిక సమ్మె గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రజల సంపదతో నిర్మించినటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను మోదీ ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తూ , తక్కువ ధరలకు అంబానీ, అదానీలకు దార దత్తం చేస్తుందని, కార్పొరేట్ వ్యవస్థలకు ఊడిగం చేస్తుందని అన్నారు. ప్రజా ఆస్తులను కాపాడా ల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని అన్నారు. అనేక పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి యాజమాన్యాలకు అనుకూలంగా సవరణలు చేశారని ఇది కార్మిక వర్గానికి తీవ్ర ప్రమాదకరమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గానికి ఉపాధి భద్రత, సామాజిక భద్రత లేని నేపథ్యంలో కార్మిక చట్టాలను, హక్కులను హరించడం సిగ్గుచేటు అన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడా ల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని తెలియ జేశారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమలలో, సంస్థలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానం పెరుగుతున్నదని దీనితో కార్మికుల చట్టబద్ధ హక్కులు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కనుమరుగవుతున్నాయని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతు కార్మికుల పై తీవ్ర ప్రభావం తో కనీస వేతనాలు పెరగకపోగా తరిగిపోతున్నాయని, కార్మిక వర్గ జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, వారి కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రతి కార్మికుడికి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ దిగ్గజాలైన ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, ఎల్ అండ్ టి చైర్మన్ సుబ్రహ్మణ్యం, ఓలా ఫౌండర్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మాస్క్ లాంటి ధనవంతులకు తల్గొగ్గి మోదీ ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాల స్థానంలో స 12గంటలు కార్మికు లతో వెట్టి చాకిరి చేయించుకోవడానికి, శ్రమ దోపిడి చేయడానికి తహతహలాడుతు న్నారని అన్నారు. కేజీబీవీ మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి,గ్రామ పంచాయతీ,మున్సిపల్ వర్కర్స్ పై తీవ్ర పని భారం,తక్కువ వేతనాలు, చెల్లిస్తూ అదనపు పని భారం ఉన్న పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు.దేశంలోని 50 కోట్ల కార్మిక వర్గం ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# లచ్చగూడెం గ్రామంలో నానో యూరియా క్షేత్ర ప్రదర్శన

**నానో యూరియా వాడకం మొక్కకు ఎక్కువ మోతాదులో పోషకాలు**

**సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర**



**చింతకాని, జులై 03 (జనంసాక్షి)**
మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర ఆధ్వర్యంలో చింతకాని మండల పరిదిలోని లచ్చగూడెం గ్రామంలో నానో యూరియా క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రైతులను ఉద్దేశించి విజయ్ చంద్ర మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని , నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను , పర్యావరణ కాలుష్యం నానో యూరియా వాడటం వలన తక్కువగా ఉంటుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస,వ్యవసాయ విస్తరణ అధికారి బి రాము, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు , ఫర్టిలైజర్ డీలర్స్ పున్నం రాజు, మంద గోపాల్ , రైతులు తన్నీరు నాగభూషణం,బోళ్ల నాగేశ్వరావు , పోట్ల సీతయ్య , దమ్మాలపాటి భూషయ్య , ఎండపల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ప్రధానమంత్రి టిబిముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహణ





**కల్లూరు జులై 03 (జనంసాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎస్పి క్యాంపస్ లో గల కల్లూరు-బి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్యకాంత్ సమక్షం లో గురువారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన డాక్టర్ వినీత్ టి.బి వ్యాధి లక్షణాల గురించి వివరించి విద్యార్థులకు అవగాహనా కల్పించారు. విద్యార్థులందరినీ పరీక్షించి తెమడ నమునాలు సేకరించారు. అనంతరం విద్యార్థుల అందరి చేత క్షయ వ్యాధి నివారణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లోహెల్త్ ఎడ్యుకేటర్ బి. వేణుగోపాల్,టిబి నోడల్ అధికారి .జి రామారావు,టీబీ చికిత్స సూపర్వైజర్ వై.సురేష్, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ, ప్రధానోపాధ్యాయులు యల్. శ్రీనివాసులు, ఏఎన్ఎం నాగమణి, భారతి, ఆశా కార్యకర్త సునీత పాల్గొన్నారు

# జూలై 5 నెల నెలా మెడికల్ క్యాంపు



**ఖమ్మం, (జనం సాక్షి) :**
బీవీకే, సీపీఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల మొదటి శనివారం మంచికంటి హల్ లో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు , ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ , బీవీకే మేనేజర్ వై శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి నెలా మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, బిపి, షుగర్ , తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు.నగరంలోని ప్రముఖ వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపుజరుగుతుంది అని,సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పోకలగూడెం రహదారి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే జారే

**తక్షణ చర్యలతో సమస్య పరిష్కారానికి శ్రీకారం**



**చంద్రుగొండ, జులై 3 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండలంలోని పోకలగూడెం గ్రామంలోని మెయిన్ రహదారి పూర్తిగా ధ్వంసమైన పరిస్థితిని మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెంటనే స్పందిస్తూ ఎంపీడీవో బయ్యారపు అశోక్ ను ఫోన్ ద్వారా సంప్రదించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా గ్రామస్తులను వేధిస్తున్న రహదారి సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు తగిన ప్రణాళికను తక్షణమే రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోజ్యానాయక్, అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ భక్ష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని స్పందించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# అధికార పార్టీ నాయకులకు ఒక చట్టం సాధారణ ప్రజలకు మరోచట్టమా?

**మడుపల్లి గోపాల్ రావు సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి**

**ఎండిఓ కార్యాలయం, ఆర్ అండ్ బి కార్యాలయం ఎదుట గ్రామస్తుల ఆందోళన**




**మధిర జులై 3 జనం సాక్షి:**
మధిర మండలం తొండలగోపవరం గ్రామపంచాయతీ పరిధిలోని తొర్లపాడు గ్రామంలో రోడ్డు ప్రక్కన నిర్మించిన ఇల్లు తొలగించాలని ఆర్ అండ్ బి అధికారులు ఆదేశాలతో గ్రామపంచాయతీ కార్యదర్శి మద్దాల ఏబు తండ్రి పద్మారావు పేరుతో ఇంటివారికి నోటీసు ఇచ్చి వెంటనే తొలగించాలని ఆదేశించారు. గ్రామంలో ఇలాంటి నోటీసు రావడం చూసి గ్రామస్తులంతా ఆశ్చర్యపోయారు. గ్రామంలో ఉన్న అధికార పార్టీ నాయకులు రాజకీయ కక్ష సాధింపు కోసం ఇలాంటి నోటీసులు పంపించారు అని గ్రామస్తులంతా ఇలాంటి వేధింపులను ఖండించాలని డిమాండ్ చేస్తూ గురువారం మధిర ఎండిఓ కార్యాలయం, ఆర్ అండ్ బి కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ ఆందోళన ఉద్దేశించి సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కొందరు అధికార పార్టీ నాయకులు గౌరవ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేరు ఉపయోగించి ఇలాంటి పనులు చేస్తున్నారని దీనిని బట్టి విక్రమార్క సమర్థిస్తున్నారని మేము భావించడం లేదని అధికారులు కూడా ఇలాంటి విషయాలను ఆలోచించి పని చేయాలి తప్ప ప్రజల మధ్య రాజకీయ ద్వేషాలు పెంచే విధంగా పనిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. తొండలగోపవరం గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి గ్రామములో ఆర్ అండ్ బి స్థలం గ్రామపంచాయతీ స్థలం ఆక్రమణకు గురైతే తప్పకుండా వెలికి తీయాలని ఆ విషయంలో అన్ని రాజకీయ పార్టీల పట్ల అధికారులు సమాన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ గ్రామపంచాయతీ పరిధిలో ఏ ఒక్కరికి నోటీసులు ఇవ్వకుండా కేవలం సిపిఎం పార్టీ కార్యకర్త అయిన మద్దాల ఏబు కు మాత్రమే నోటీసు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నట్లు ఆక్రమణకు గురైన స్థలానికి ఆర్ అండ్ బి అధికారులు మార్కింగ్ పెట్టి అందరికీ నోటీసులు ఇవ్వాలని సిపిఎం పార్టీ కూడా డిమాండ్ చేస్తుందని తెలిపారు. గ్రామంలో అన్యాక్రాంతమైన దళితుల ఇళ్ల స్థలాలు సర్వేనెంబర్ 17 నందు వెంటనే హద్దులు ఏర్పాటు చేయాలని ఆ స్థలాలను ఇంటి స్థలం లేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మందా సైదులు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి పార్టీ నాయకులు నాయుడు శ్రీరాములు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపల్ వార్డుల జాబితా విడుదల

**ఖమ్మం రూరల్,జూలై 03 (జనం సాక్షి)**
పంచాయతీలను కలిపిఏదులాపురం మున్సిపాలిటీగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. నాటి నుంచి నేటి వరకు 12 పంచాయతీల్లో మున్సిపల్ అధికారుల పాలన కొనసాగుతోంది. జీవో నెం 122 ద్వారా 32 వార్డుల జాబితను విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి మీడియాకు తెలిపారు. 32 వార్డులకు గాను 32 మంది వార్డు ఆఫీసర్ లు, అధికారులు, సిబ్బందిని నియమిస్తామన్నారు. చెత్త సేకరణ కోసం సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 12 పంచాయతీల్లో కలిపి 35210 మంది జనాభా ఉన్నారు. అవి ప్రస్తుతం 70 వేలకు పైగా జనాభా పెరిగింది. 12 వార్డులకు కలిపి ఓట్లు 44600 ఉన్నాయి. ఒక్కొ వార్డుకు 1500 ఓట్లతో కలిపి వార్డులను విభజన చేశారు.



# హామీలు అమలు చేయాలి




## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

## పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని

**చింతకాని , జులై 03 (జనంసాక్షి)**
చింతకాని మండల కమిటీ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని ఆధ్వర్యం లో చింతకాని మండలం పలు గ్రామాల్లో సభ్యత్వ నమోదు క్యాంపైన్ మండలంలో విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పిఆర్సీ నివేదికను తెప్పించుకొని 01-జులై- 2023 నుండి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను ,డిఎ లను విడుదల చేయాలని, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని హామీలు నీటి మూటలుగానే మిగిలాయని ఆమె అన్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా కేజీబీవీ ఉపాధ్యాయిని ల సమ్మెకాలపు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. గురుకుల పని వేళలు శాస్త్రీయంగా నిర్ణయించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అనుకూలంగా మార్చాలని, బడ్జెట్ లో విద్యకు 15% శాతం నిధులు కేటాయించాలని, %చీజూ%-2020 ని రద్దు చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

అన్ని ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, కేజీ తరగతులు ప్రవేశపెట్టి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు.జిల్లాలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, కుటుంబ సర్వే పైకం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ క్యాంపైన్ నందు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడిఎస్వీ. రమణ,తోటకూరి. శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, భాగ్య, ప్రీతమ్, జమలయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ

**కల్లూరు జూలై 03 (జనంసాక్షి)..**
కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పోట్రుచక్రి జన్మదినం సందర్భంగా కల్లూరుమున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. గురువారం కల్లూరు మండల పరిధి ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు పోట్రు చక్రి జన్మదిన వేడుకలను కల్లూరులో ఏఎంసీ చైర్మన్ బాగా నేరజాదేవి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోట్రుఅర్జున్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోట్రు చక్రి జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డపునేని శ్రీనివాసరావు, భాగం ప్రభాకర్, కోటా పుల్లయ్య, బొల్లం రామారావు, బాబురావు, జిల్లెల కృష్ణారెడ్డి, మర్సకట్ల బాలశౌరి, సురేష్ బాబు, బొడ్డు పిచ్చయ్య, బొడ్డు కృష్ణ, బొల్లం శంకర్ కాంతారావు, బాజీ, ఉస్మాన్ తురాబు అలీ, వెంకటేశ్వరరావు, పలువురు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పథకాల పండుగ

అశ్వారావుపేట, జూలై 3 ( జనం సాక్షి):
అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడు జారే ఆదినారాయణ నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తంగా 92 చెక్కులు రూ. 92,10,672 విలువైన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల కింద పంపిణీ చేశారు.47 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, 14 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 4,78,500 రూపాయల ఆర్థిక సహాయం అందించనట్లు ఆయన తెలిపారు. అశ్వారావుపేట మండలంలోని 30 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఈ పథకాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం, వివాహ ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతగానో దోహదపడుతున్నాయి అని పేర్కొన్నారు. అలాగే, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎం సహాయ నిధి ద్వారా తక్షణ సహాయం అందించడంపై హర్షం వ్యక్తం చేశారు.అంతేగాక ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా నా నియోజకవర్గంలో సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నా అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు అధికారులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**కోదాడ, (జనం సాక్షి):**



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, మరియు ఇంటర్మీడియట్ కోర్సులలో 2025 -26 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు శ్రీ బాలాజీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కో ఆర్డినేటర్ బానోతు బాలాజీ నాయక్ తెలిపారు. విద్యార్థులు 14 సంవత్సరాల వయస్సు పూర్తిచేసుకుని రాయడం మరియు చదవడం వచ్చినవారు అడ్మిషన్ పొందవచ్చని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేయవచ్చని, ఆర్ట్స్ మరియు సైన్స్ గ్రూపులలో అడ్మిషన్ పొందవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు. అడ్మిషన్ పొందేవారు ఈ సెల్ నెంబర్లకు 9912559988,9948401228 సంప్రదించవచ్చని తెలిపారు.



# జన్మదిన సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు డిజిటల్ వేయింగ్ మిషన్స్ వితరణ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి

**ఖమ్మం , జులై 03 (జనంసాక్షి)**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46 డివిజన్ సారధి నగర్ లో ఏడు అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులు, బాలింతలు, గర్భిణి స్త్రీల సౌకర్యం కోసం కార్పొరేటర్ కన్నం వైష్ణవి తన జన్మదిన సందర్భంగా స్వంత ఖర్చులతో డిజిటల్ వేయింగ్ మిషన్స్ ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి దండ్రులు వారి చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అక్కడ వారికి సరైన పోషక పదార్థాలు అందిస్తారని, క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తారని వారి సేవలను కొనియాడారు. వారి సూచన మేరకు చిన్నారులు, గర్భిణీల కు, బాలింతల సౌకర్యం కోసం ప్రతి కేంద్రానికి డిజిటల్ వేయింగ్ మిషన్స్ అందించామని, తద్వారా గర్భిణీ స్త్రీలకు అదే విధంగా పిల్లలు బరువు పరిశీలిస్తూ వారి ఎదుగుదలకు తగ్గట్టుగా బరువు చూసుకునేలా ఉపయోగపడుతుందని తెలిపారు. రానున్న కాలంలో భగవంతుని సహకారంతో మరింత సేవ చేస్తామని వారు తెలిపారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోసీడీపీఓ వీరభద్రమ్మ, సూపర్ వైజర్ సత్యశీల, అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి, రమాదేవి, శ్రీలత, శోభ, రేణుక, సంధ్య, నాగమణి , నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, షేక్ రజ్జి, స్థానిక మహిళలు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఖర్గే బహిరంగ సభను జయప్రదం చేయండి

## ఫజల్ భక్ష్ పిలుపు



**అశ్వారావుపేట, జూలై 3( జనం సాక్షి):**
ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జూలై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని అశ్వరావు పేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్య దర్శి ఫజల్ భక్ష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 15,000 గ్రామ శాఖల అధ్యక్షులు ఈ సభలో పాల్గొననున్నట్టు తెలిపారు. అశ్వరావు పేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామ శాఖ అధ్యక్షుడు సభలో పాల్గొనాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, పార్టీ నాయకత్వానికి ఖర్గే మార్గదర్శనం చేయనున్నారు. కావున ప్రతి ఒక్కరూ సభకు హాజరై విజయవంతం చేయాలన్నారు.

# ఎల్బీ స్టేడియంలో జరిగే మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయండి

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి, జులై 3 (జనంసాక్షి):**
హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నేడు జరగనున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో భారీ ఏర్పాట్లు చేశామన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల, పట్టణాల, మున్సిపాలిటిల, గ్రామ శాఖల అధ్యక్షులు కచ్చితంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అన్ని గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా సమావేశం కావడం దేశంలోనే ఇది మొదటిసారి అని అన్నారు. ఈ సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గ్రామ స్థాయి నాయకులతో నేరుగా సమావేశం కావడం దేశంలోనే మొదటిసారి జరుగుతున్న చారిత్రాత్మక సంఘటనని తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్యక్రమం శ్రీకారం చుట్టడం గర్వకారణం అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఉద్యమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, తెలంగాణలో గత 18 నెలల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారన్నారు. కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల అధ్యక్షులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మల్లికార్జున ఖర్గే సందేశాన్ని ప్రజలకు చేరవేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే బాలునాయక్ జన్మదిన వేడుకలు



**కొండమల్లేపల్లి, జులై 3 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే బాలు నాయక్ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ చౌరస్తాలో తమ అభిమాన నేత ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన సందర్భంగా బాణాసంచాలు కాల్చారు. ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదినంతో పాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి జన్మదినం కూడా ఉండడంతో కాంగ్రెస్ నాయకులు ఉత్సాహంగా కేక్ కటింగ్ నిర్వహించే స్వీట్లు పండ్లు పంచారు. ఎమ్మెల్యే బాలు నాయక్ తో పాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డిలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రజా క్షేత్రంలో వారి విలువైన సేవలు ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కు భగవంతుడు ఎన్నో శక్తిసామర్థ్యాలు ప్రసాదించి ప్రజలకు మరింత సంక్షేమ ఫలాలు అందించాలని గిరిజన కోటాలో మంత్రి పదవి అవకాశం రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు ఎంఏ కైసర్ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, మధు నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్, కోట్ల జగదీష్ పటేల్, రమావత్ లాలూ నాయక్, సురేందర్ రెడ్డి, విప్పలపల్లి జితేందర్ యాదవ్, మంగ్యా నాయక్, మైనంపాటి అశ్విన్ రెడ్డి, తుకారం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా వందరోజుల ప్రణాళిక

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసి వాటిని ఆచరణలో పెట్టడం అభినందించదగ్గ విషయమని, నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ, సహకారాలతో హుజూర్ నగర్ పట్టణంను అభివృద్ధి దిశగా ప్రయాణించేలా అడుగులు వేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ బండ్ల అన్నపూర్ణ, ఆర్పీలు తెల్లబోయిన హేమలత, పాలపాటి శారద, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి పిల్లి శివశంకర్, నాయకులు పెండ్యుర్తి సతీష్, బుడిగ సత్యనారాయణ, బుడగ మహేష్, 25 వార్డు ప్రజలు సులువ నాగలక్ష్మి, ములకలపల్లి సీతాలు, బుడిగ ఈశ్వరి, ములకలపల్లి మౌనిక, ములకలపల్లి లక్ష్మి, బుడిగ భారతమ్మ, వెన్నబోయిన పుష్పవతి, మున్సిపల్ ఎలక్ట్రీషన్స్ ముత్యాలు, నరేష్, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలిథిన్ వద్దు - పర్యావరణం ముద్దు

**ప్లాస్టిక్ సంచులు వాడొద్దంటూ మున్సిపల్ ఆధ్వర్యంలో అవగాహన**



**దేవరకొండ, జులై 13(జనంసాక్షి)** దేవరకొండ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్స్ నిషేధించాలని కోరుతూ గురువారం దేవరకొండ పురపాలక కార్యాలయం నుండి పట్టణ పురవీధుల గుండా ప్లాస్టిక్ వేషధారణతో ఉన్న వ్యక్తి తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వై సుదర్శన్ మాట్లాడుతూ స్వచ్ఛ స్వచ్ఛ పురపాలక ధ్యేయంగా దశలవారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు వార్డ్ ఆఫీసర్స్ ఆర్పీలతో కలిసి ప్లాస్టిక్ వద్దు జ్యూట్ బ్యాగు లే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ మీనాక్షి సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై . సుదర్శన్, శానిటరీ ఇన్స్పెక్టర్ సురగి శంకర్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ శక్రు నాయక్, మునిసిపల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సజ్జు భాయ్ నియామకం

వలిగొండ జులై 3 (జనం సాక్షి): బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన పంజా సజావర్ అలీ సజ్జు భాయ్ ని నియమిస్తూ బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఎల్లయ్య గురువారం నాగారం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు న్యాయం జరిగేంత వరకు వివిధ పద్ధతులలో ఉద్యమాలు చేయడమే తమ విధానం అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదని 76 ఏళ్ల తర్వాత కూడా చట్టసభలలో వాటా కోసం పోరాడాల్సిన పరిస్థితి ఉందన్నారు . విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సజావుగా జరగాలని అన్నారు. చట్టసభల్లో 50 శాతం వాటా కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని. గ్రామ మండల జిల్లా కమిటీలు వేసి బీసీ సంఘాలను మరింత పటిష్టం చేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమం తరహాలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని ఎల్లయ్య పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పంజా సజ్జు భాయ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు జాతీయ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఎల్లయ్యకు కృతజ్ఞతలు తెలిపారు .తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. బీసీ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని బీసీ కులాల ఐక్యత కోసం బీసీల హక్కుల సాధన కోసం వారి సంక్షేమానికి అభ్యున్నతికి నా వంతుగా కృషి చేస్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు బెలిదే నాగేశ్వర్ , పోలు నాగయ్య, పలుసం రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులదీక్షను విజయవంతం చేయండి

**ఉప్పుల నాగమల్లు..**

**మండల అధ్యక్షులు**



తుంగతుర్తి జులై 4 (జనం సాక్షి) ఈనెల ఐదున హైదరాబాద్ లో తెలంగాణ అమరవీరుల స్తూపం (గన్ పార్క్ ) వద్ద నిర్వహించే మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల శాఖ అధ్యక్షులు ఉప్పుల నాగమల్లు అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తెలంగాణ ఉద్యమకారులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాటం చేశారని అన్నారు పోరాటాన్ని చూసిన కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారని అన్నారు అప్పటినుండి ఇప్పటివరకు రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఏర్పడిన ప్రభుత్వాలు ఉద్యమకారులను విస్మరిస్తూనే ఉన్నాయని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ఉద్యమకారులను గుర్తించేంతవరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ఈ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని అన్నారు.తెలంగాణ ఉద్యమకారులు విద్యావంతులు మేధావులు నిరుద్యోగులు విద్యార్థులు తెలంగాణ సానుభూతిపారులు మద్దతు తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# వరదలకు కొట్టుకుపోయిన బ్రిడ్జికి సొంత నిధులతో మరమ్మతులు చేయించిన బీజేపీ మండల అధ్యక్షులు సుర్వి రాజు



**సంస్థాన్ నారాయణ పురం. జులై 3. (జనం సాక్షి):** అల్లందేవిచెర్వు గ్రామం లోని రైతులు పొలాలకు వెళ్లే రోడ్డు అసంపూర్తిగా ఉండడంతో ట్రాక్టర్లు మరియు రైతుకూలీలను తీసుకువచ్చే ఆటోలు మరియు ట్రాక్టర్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు మరియు రైతు కూలీలు సుర్వి రాజుగౌడ్ గారి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి గత మూడు సంవత్సరాల క్రితం తన సొంత నిధులతో బ్రిడ్జిని వేయించడం జరిగింది, కానీ ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు అట్టి బ్రిడ్జి కొట్టుకుపోవడంతో మళ్లీ రైతుల విజ్ఞప్తి మేరకు ఈరోజు రాజు గౌడ్ గారు అట్టి బ్రిడ్జి మరమ్మతు కార్యక్రమాలను చేయించి మళ్లీ తిరిగి ఆ యొక్క రోడ్డును రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది దానికి అల్లందేవిచెర్వు గ్రామ రైతులు వారికి కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సుర్వి రాజుగౌడ్ మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని దేశానికి వెన్నెముక రైతన్న అని,రైతులకు సేవ చేసే భాగ్యం తనకు కలగడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సుర్వి రవి గౌడ్,గుండు రవి గౌడ్,గుండు మల్లేశం గౌడ్,సుర్వి కృష్ణ గౌడ్,సుర్వి కిష్టయ్య గౌడ్,అంతటి అంజయ్య గౌడ్, గోధుమ గడ్డ మల్లారెడ్డి,ఏర్పుల రాములు,సుర్వి జంగయ్య గౌడ్,సుర్వి పరమేష్ గౌడ్ సుర్వి నగేష్ గౌడ్ సుర్వి నరేష్ గౌడ్, సుర్వి జంగయ్య గౌడ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఎస్ఐ అజ్మీర రమేష్



**కొండమల్లేపల్లి, జులై 3 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జాతీయ రహదారుల వెంట ట్రాఫిక్ అంతరాయం రాకుండా చూడాలని ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. గురువారం పట్టణ కేంద్రంలోని రామాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి వెంట ఎన్నో ఏళ్లుగా గుంతలు గుంతలుగా పడి నీళ్లు నిలవడంతో భక్తులు, పట్టణ ప్రజలతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలుగుతోందని గ్రహించిన ఎస్ఐ అజ్మీర రమేష్ డోజర్ సహాయంతో రోడ్డును చదును చేసి ప్రధాన రహదారి వెంట ఉన్న గుంతలను పూడిపించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా రామాలయం ఎదురుగా ఉన్న రోడ్డు వెంట ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధాన రహదారుల వెంట చిరు వ్యాపారాలు నిర్వహించేవారు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని హెచ్చరించారు. వాహనదారులు రాంగ్ రూట్లో ప్రయాణించొద్దని పార్కింగ్ ఇబ్బందులు రాకుండా వాహనాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులను ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రధాన రహదారుల వెంట చెత్త చెదారం, కుళ్లిపోయిన కూరగాయలు, పండ్లు, నీళ్ల బాటిల్స్, కలుషిత నీళ్లను రోడ్ల వెంట పడేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. వారి వెంట పోలీస్ కానిస్టేబుల్స్ వెంకటకృష్ణ, మహీన్, చందు లతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, వివిధ వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు తదితరులున్నారు.

# అక్రమ కేసులకు భయపడం కేసులు, జైళ్ళు మాకేం కొత్త కాదు



**చండూరు, జనంసాక్షి**

అక్రమ కేసులకు భయపడేది లేదని, కేసులు, జైళ్లు తమకేమీ కొత్త కాదని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జి. జగదీష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఇటీవల చండూరు మున్సిపల్ కేంద్రంలో చండూరు మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న మడిగెలను మున్సిపల్ కమిషనర్ కూల్చివేయించిన నేపథ్యంలో గురువారం ఆయన వారిని పరామర్శించేందుకు చండూరు కు వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర కాలం కావస్తున్నా ఒక్క రూపాయి అభివృద్ధి చేయలేదన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖ తప్ప మరే ఇతర శాఖలు పనిచేయడం లేదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ మాటలు ఉత్తర ప్రగల్భాలే అంటూనే వారివి చెత్త మాటలే తప్ప చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. నల్గొండ జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నా వారు జిల్లా కు చేసింది శూన్యం అన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆ శాఖపై అవగాహనే లేదన్నారు. ఇక రోడ్లు భువనాలు శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంతవరకు కొత్తగా వేసిన రోడ్లు ఏమీ లేవని.. ఇప్పుడు వేస్తున్న రోడ్లన్నీ తమ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసినవేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లే తప్ప ఇంత వరకు కొత్తగా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ రంగంలో నల్గొండ జిల్లాను అగ్రస్థానంలో నిలిపామని అంటూనే ఈ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించిందని.. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులతో రైతన్నలు ఎటూ పాలుపోని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా అన్నదాతలు ఎరువుల కోసం క్యూ కట్టాల్సిన దుస్థితి దాపురించిందని మండిపడ్డారు. నల్గొండలో బుధవారం జరిగిన ఉమ్మడి జిల్లా రివ్యూ మీటింగ్ పై సొంత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విమర్శలు గుప్పిస్తుండడం గమనించాల్సిన విషయమని.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా తీరుకు నిదర్శనమన్నారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు పోలీసుల నుండి మామూళ్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నెలలో సుమారు 15, 20 రోజులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం చండూరు లో జరుగుతున్న పనులన్నీ మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసినవే అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖ అక్రమ కేసులు పెడుతూ ప్రజలను పీడిస్తోందని, ఉద్యోగుల బదిలీలకు, చేసిన పనులకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు మంత్రులు కమిషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా మాజీ సీఎం కేసీఆర్ ను తిట్టడానికి పోటీ పడుతూ పాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. వానాకాలం రైతు భరోసా ఇవ్వలేదని అంటూనే ఇంకా 17 వేల కోట్లు ప్రభుత్వం బాకీ ఉందన్నారు. జిల్లా మంత్రుల పనితీరును మెచ్చే ఇంచార్జి జిల్లా మంత్రుల పదవులు పీకేశారని.. ఇక ముందు వీరికి మంత్రి పదవులు కూడా ఉంటాయో లేదో అంటూ ఆయన పరోక్షంగా మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి లకు చురకలంటించారు. చండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న మడిగెలను అక్రమంగా కూల్చి వేశారని అంటూనే ఇలాంటి వాటికి తాము భయపడబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు పాల్వాయి స్రవంతి, రెగట్టె మల్లికార్జున రెడ్డి, చండూరు మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, చండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, కోడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బాలునాయక్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

### మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, జులై 3 (జనంసాక్షి):**

అశేష ప్రజాభిమానం ఉన్న ప్రజా నేత ప్రజలందరూ ఆరాధించే ప్రజా నాయకుడు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన శుభ సందర్భంగా మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి గ్రామపంచాయతీ సఫాయి కార్మికులకు గురువారం తమ స్వగృహంలో భోజన కార్యక్రమాలు నిర్వహించారు. తమ అభిమాన నేత పుట్టినరోజు వేడుకల సందర్భంగా బాణసంచాలు కాల్చి కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పసునూరి యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన సందర్భంగా సుమారు 200 మందికి భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని, శక్తివంతంగా పరిపాలిస్తూ ప్రజా నాయకుడిగా ఎదగాలని ప్రజలందరి ఆశీస్సులు ఆయనపై ఉండాలన్నారు. ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో పేదలు, రైతుల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాడుగుల యాదగిరి, గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ యజ్ఞ నారాయణ, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు విప్పలపల్లి జితేందర్ యాదవ్, మైనంపాటి అశ్విన్ రెడ్డి, మధు నాయక్, పాండు నాయక్, మంగ్యా నాయక్, వూరే నరేష్, తోటపల్లి కృష్ణ, గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తోపుడు బండి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

### ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ స్పష్టం



**కల్లూరు జూలై 03 (జనంసాక్షి)**

తోపుడు బండి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కీ "శే" లు షాదీక్ ఆలీ 62వజయంతి సందర్భంగా వారి సతీమణి ఉషా సాదిక్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పలు ప్రభుత్వ పాఠశాలలకు లక్షలాది రూపాయల విలువ కలిగిన అత్యంత నాణ్యమైన డెస్క్ బెంచీలు వితరణగా అందించటం అభినందనీయమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్ స్పష్టం చేశారు. తోపుడు బండి ఫౌండేషన్ చైర్మన్ కీర్తిశేషులు సాధిక్ అలీ జన్మదినం సందర్భంగా కల్లూరు మండలం-కోర్లగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఫౌండేషన్ నిర్వాహకురాలు ఉషా సాదిక్ అలీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలు, పాఠశాలకు డెస్క్ బల్లలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా సాదిక్ అలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొర్లగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలకు 16 డెస్కులు, ఖాన్ ఖాన్ పేట ప్రాథమిక పాఠశాల కు 21 డెస్కులు,కల్లూరు ఎస్ఎస్సి ప్రాథమిక పాఠశాల కు 18 డెస్కు బెంచిలను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతులు మీదుగా అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్ ప్రసంగించారు. సామాజిక సేవ స్ఫూర్తితో తోపుడు బండి ఫౌండేషన్ స్థాపించి సమాజంలోని పేద వర్గాల ప్రజలకు, ఉన్నత చదువులు చదువుకునేందుకు విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనందించిఅనేక సేవా కార్యక్రమాలు సాదిక్ అలీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. సాదిక్ అలీ ఆశయ సాధన కోసం ఆయన సతీమణి ఉషా సాదిక్ తోపుడు బండి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగించటం అభినందనీయమన్నారు. తన కుమార్తె ఆశా జ్ఞాపకార్థం చిన్నారి పేరు మీద అశా స్వచ్ఛంద సేవా సంస్థ నెలకొల్పి మా కుటుంబం పేద ప్రజలకు సాయం చేస్తూ అనేక సామాజికసేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. తాము చదువుకునే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, కూర్చునేందుకు బల్లలు లేక నేలపైన కూర్చుని చదువుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగామని తెలిపారు. నేడు రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా రంగాన్ని బలోపేతం చేస్తూ వేలాది కోట్ల రూపాయల నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య యూనిఫామ్స్ పుస్తకాలు, అందిస్తూ నాణ్యమైన మధ్యాహ్న భోజనం పిల్లలకు అందిస్తున్నట్లు తెలిపారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉత్తమ క్రమశిక్షణతో విద్యను బోధిస్తున్నారని, ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల బలోపేతం కోసం పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సి డి సి చైర్మన్ నరేంద్ర, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగ,స్థానిక ఎస్సైహరిత, పాఠశాల హెచ్ఎం చక్రవర్తి, , షాదీక్ అలీ సతీమణి ఉషా, మాజీ వార్డు సభ్యులు దయాల కిషోర్ దత్, పలువురు ఉపాధ్యాయులు, పలువురు కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, మట్టా రామకృష్ణ, పోట్రు అర్జున్ రావు, బొల్లమ్ రామారావు. భాగం ప్రభాకర్ చౌదరి, నల్లగట్ల పుల్లయ్య, మరసకట్ల బాలశౌరి, తదితరులు పాల్గొన్నారు.